## పటిష్ట నిఘాతో నేరాలు

# తగ్గుముఖం

- పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖను ప్రజలకు చేరువ చేశాం
- పోలీస్ వార్షిక నివేదిక విడుదల చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- సమర్ధ పోలీసింగ్‌తోనే తగ్గిన నేరాల శాతం




**బాపట్ల – నవభూమి :** పోలీస్ శాఖ పటిష్ట నిఘాతో సమర్ధ పనితీరుతో గతేడాది కంటే ఈ ఏడాది జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ పోలీస్ వార్షిక నివేదికను విడదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వారం వీక్లీ ప్లాన్ అఫ్ ఏక్షన్ ఏర్పాటు చేసుకొని లాడ్జిలు, దాబాలు, రెస్టారెంట్‌లు తనిఖీ నిర్వహిస్తూ రిసార్ట్, రెస్టారెంట్‌లను సోదా చేస్తున్నామన్నారు. అదేవిధంగా వాహన తనిఖీలు నిర్వహించి ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, డ్రగ్స్ సేవిస్తే కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు పోలీస్ శాఖను చేరువ చేసేందుకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పోలిస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో ఒక రోజు బసచేసి స్థానిక ప్రజలతో సమావేశమై అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకొని స్థానికంగా ఉన్న వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం సేకరించి వాటిని కట్టడి చెయ్యడంలో మెరుగైన పలితాలు వస్తున్నాయన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వీటిలో డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలు ఎక్కువ చోటు చేసుకుంటున్నాయన్నారు. ఆన్లైన్ ద్వార కాల్ చేసి సిబిఐ, కస్టమ్స్, ఆదాయపు పన్ను శాఖ ఇతర పలు శాఖల అదికారులమని చెప్పి మీపై కేసు నమోదు చేశామని బెదిరించి, సదరు కేసు నుండి బయట పడేయాలి అంటే డబ్బులు చెల్లించాలని బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అటువంటి కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, లేదా 1930 సైబర్ సెల్ నెంబర్ కు కాల్ చెయ్యాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని తెలిపారు. జిల్లాలో ఇటీవలి కాలంలో 817 సిసి కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయని మహిళల సమస్యలపై ప్రత్యేకంగా జిల్లాలో నవంబర్ 18న ప్రత్యేక కార్యక్రమం చేసినట్లు తెలిపారు.జిల్లాలో గత ఏడాది కాలంలో జరిగిన నేరాల గణాంకాలు– ఆస్తి నేరాలు: ఈ సంవత్సరంలో మొత్తం 413 ఆస్తి సంబందిత నేరాలు నమోద్కెయ్యాయన్నారు. గత సంవత్సరం 2023లో నివేదించిన 478 కేసులతో పోల్చగా 13.5 శాతవ తగ్గుదల ఉందన్నారు. రాత్రి బీట్‌లు సమర్థవంతంగా నిర్వహించడం ఎల్‌హెచ్‌ఎంఎస్ ముందస్తు చర్యల కారణంగా నివారించామన్నారు. ఈ ఏడాదిలో రూ.21,60,1875 ఆస్థి దొంగిలించబడడగా రూ.18,23,9750 రికవరీ చేశామన్నారు. 2024 సంవత్సరంలో రికవరీ శాతం 57 శాతం ఉందన్నారు. శారీరక నేరాలు :975 శరీరక నంబంధించిన నేరాలు నివేదించబడ్డాయని గత సంవత్సరం 982 కేసులతో పోల్చి చూస్తే 0.71 శాతం తగ్గుదల జరిగగిందన్నారు. కౌన్సిలింగ్ ఇస్తూ సమర్థవంతమైన చట్టాలు అమలు చేసినట్లు తెలిపారు. బహిరంగ మద్యం సేవించటం అరికట్టి బ్కెండ్ ఓవర్స్ ఇతర చర్యలపై కేసుల నమోదు కూడా ఉన్నాయన్నారు.– మహిళలపై నేరాలు :ఈ ఏడాది 531 మహిళలపై జరిగిన నేరాలు నమోద్కెయ్యాయని గత సంవత్సరం 659 కేసులతో పోల్చి చూడగా 19 శాతం తగ్గుదల ఉందన్నారు. పాఠశాల స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం బాధితులకు మనోధ్కెర్యం నింపడం, కుటుంబ కౌన్సలింగ్ ద్వారా సాధ్యమైందన్నారు.– సైబర్ క్రైమ్స్ :సైబర్ క్రైమ్ విషయంలో ఈ సంవత్సరంలో 90 కేసులు నివేదించబడ్డాయన్నారు గత సంవత్సరంలో 52 కేసులు నివేదించబడ్డాయి, గత సంవత్సరం యొక్క గణాంకాలతో పోల్చితే 73 శాతం పెరిగిందన్నారు.– రోడ్డు ప్రమాదాలు :ఈ సంవత్సరంలో మొత్తం 211 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 298 ప్రాణతకం కానీ రోడ్డు ప్రమాదాలు నివేదించబడ్డాయన్నారు. ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల్లో 0.93 శాతం తగ్గుదల ప్రాణతకం కానీ రోడ్డు ప్రమాదాల్లో 15.81 శాతం తగ్గదల నమోద్కెందన్నారు.– ఎన్ఫోర్స్మెంట్ :ఈ సంవత్సరంలో మొత్తం 12,940 కేసులు నమోదు చేయబడ్డాయన్నారు, గత సంవత్సరంలో 12,328 కేసులు నమోదు చేయబడ్డాయి, 5 శాతం పెరుగుదల నమోద్కెందన్నారు. రేషన్ బియ్యం, గంజాయి, పేకాట, కోడి పందాలు, మద్యం, వ్యభిచారం వంటి అక్రమ రవాణా మీద ప్రత్యేక డ్కెవ్ నిర్వహించామన్నారు. జిల్లాలో అన్ని అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోబడ్డాయని దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెంచడం జరిగిందన్నారు.– పి.జి.ఆర్.యస్ :మొత్తం 2040 పిటిషన్లు అందగా, వాటిలో 1782 పిటిషన్లు పరిష్కరించినట్లు తెలిపారు.– డ్రోన్ పర్యవేక్షణ : కార్తిక మాసం (పౌర్ణమి) ఉత్సవాలు సందర్భంగా సూర్యలంక బీచ్, బాపట్ల రూరల్ పరిధిలో, రెండు లక్షల మంది భక్తులు పవిత్ర కార్యాచరణలు నిర్వహిస్తున్న సమయంలో డ్రోన్ పర్యవేక్షణ ఒక కీలక మార్పును తీసుకువచ్చిందన్నారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఈ సాంకేతికతను ఉపయోగించి భద్రతను అందించేందుకు, ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు అత్యవసర ప్రతిస్పందనను మెరుగుపర్చేందుకు ఉపయోగపడ్డాయన్నారు. జిల్లాలో ప్రజల మాన ప్రాణ ఆస్థి రక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీస్ శాఖ నిరంతరం ప్రజల సేవలో ఉంటుందని ప్రజలు సహరించి జిల్లాలోల నేరాల శాతం మరింతగా తగ్గించేందుకు సహకారం అందించాలని కోరారు.

## నెల రోజుల్లోనే వితంతువులకు పెన్షన్

## కూటమి ప్రభుత్వం ఘనత






## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే ఎన్డీఏ

# ప్రభుత్వం పని చేస్తుంది

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్




**నెల్లూరు,డిసెంబర్ 31,(నవభూమి):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ మాట్లాడారు కూటమినామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను వివరించారు.ఏడు నెలల కాలంలో 11,000 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందనీ, ఇందుకోసం ?860 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదనంగా, గత ప్రభుత్వ కాలంలో చెల్లించాల్సిన ?1,070 కోట్ల బకాయిలను పరిష్కరించి, రోడ్ల అభివృద్ధికి మరింత నిధులు కేటాయించిందన్నారు.ఈ సంక్రాంతికి 11,000 కిలోమీటర్ల రోడ్లను పూర్తిచేసి ప్రజలకు నూతన రోడ్లపై ప్రయాణించే అవకాశాన్ని అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక ప్రాంతాలకు మాత్రమే రోడ్లను నిర్మించగా, ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాలనూ నగరాలకు అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తోందన్నారు,గోదావరి, బనకచర్ల నదులను అనుసంధానం చేయడం ద్వారా కరువు మరియు నీటి ఎద్దడిని నివారించేందుకు ?80,000 కోట్ల భారీ ప్రాజెక్టును కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ నీటిసాధనానికి శాశ్వత పరిష్కారం కానుందని సామంచి శ్రీనివాస్ అన్నారు.గత ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాదని స్వార్థ ప్రయోజనాలకు మాత్రమే పనిచేసిందని విమర్శించారు. ఇకనైనా వైసీపీ నాయకులు తమ తప్పులను తెలుసుకుని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్,జిల్లా కార్యదర్శి దువ్వూరు పరశురామ్, కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇండ్ల రాఘవయ్య, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, సీనియర్ నాయకులు జయచంద్ర,బాలకృష్ణ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ను అందరూ సద్వినియోగం చేసుకోండి

## నూతన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ





**ఎమ్మిగనూరు, డిసెంబర్ 31 నవభూమి):** నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో నూతన వితంతు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ను టిడిపి నాయకులు బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, ముగతి గ్రామ టిడిపి అధ్యక్షులు ముగతి భార్గవ్ యాదవ్, 4000 రూపాయలు పెన్షన్ దారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ నవంబర్ 1 నుండి డిసెంబర్ 15 మధ్య భర్తలను కోల్పోయిన వితంతువులకు స్పౌజ్ కేటగిరీలో ఒక్క మాసంలోనే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ 4000 రూపాయలు అందించడం హర్షించ విషయమని కొనియాడారు. గతంలో దరఖాస్తు చేసుకున్న ఆరేడు నెలలకు పెన్షన్లు మంజూరయ్యేవి. అయితే ఇలాంటి సమస్యలకు ఉమ్మడి ప్రభుత్వం ఇక పోలిస్టప్ పెడుతూ భర్త చనిపోయిన వెంటనే పింఛన్ మంజూరు చేసే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన విధానాన్ని తీసుకురావడం ఎంతో కొంత కుటుంబానికి ఆసరాగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకొని డిసెంబర్ 31న ఒకరోజు ముందే పింఛన్ పంచడం పెన్షన్ దారులలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, ముగతి గ్రామ టిడిపి అధ్యక్షులు ముగతి భార్గవ్ యాదవ్, చిన్న రంగన్న, కదుబూర్, అర్జున్,వెలుగు సిసి చెన్నమ్మ, గ్రామ సచివాలయం అధికారులు నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, వివో ఏ వెంకటరామిరెడ్డి, పాల్గొన్నారు.

## పోతునూరులో తెల్లవారుజామున 5 గంటలకే పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు టిడిపి నేతలు

**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆశయాలు ఆదేశాలు కనుగుణంగా దెందులూరు మండలంలోని పోతునూరు కేధవరం ఉంద్రాజవరం గ్రామాల్లో తెల్లవారుజామున 5 గంటల నుండి వృద్ధాప్య వితంతు దివ్యాంగు అన్ని రకాల పెన్షన్లను ఇంటికి వెళ్లి మరీ ఒక్కరోజు ముందుగానే అందిస్తున్నామని దెందులూరు నియోజకవర్గం టిడిపి నాయకులు నియోజకవర్గం కస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు తెలిపారు. మంగళవారం పోతునూరు గ్రామంలో ఒకరోజు ముందుగా టిడిపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను టిడిపి నాయకులు బొడ్డేటి మోహన్ బాబు,నున్న లక్ష్మణ్ బాబు. కొత్త సాంబశివరావు. డొక్కు వెంకటేశ్వరరావు. మద్దా రంగారావు. తలారి ధన్య కుమార్. గండి రాజా. చలసాని రాంబాబు. జక్కుల ఆశాబాబు. గ్రామ రెవెన్యూ అధికారి రామచంద్రరావు. ఉంద్రాజవరంలో టిడిపి నాయకులు బూత్ ఇంచార్జ్ బాయ్ రాంప్రసాద్. తెలుగు యువత అధ్యక్షులు యర్నేటిపండు. పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు



### ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ను

# అందరూ సద్వినియోగం చేసుకోండి

- అన్ని బ్యాంకులకన్నా సీనియర్ సిటిజన్‌లకు పిక్స్ డిపాజిట్లపై
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లో 8.6 అధికవడ్డీ
- అన్ని బ్యాంకులు కెల్లా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులోనే అత్యధిక వడ్డీ
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి నాగార్జున వెల్లడి










**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** ప్రభుత్వ రంగ బ్యాంకు అయినా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు దెందులూరు లో మా ఖాతాదారులకు సీనియర్ సిటిజన్ కు 8.6 అత్యధిక వడ్డీని ఫిక్స్ డిపాజిట్లు పై అందిస్తున్నామని దీంతోపాటు సంవత్సరం కాలపరిమితికి కేవలం రూ 500 రూపాయలకే ప్రమాద భీమా 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాలు సైతం అందిస్తున్నామని దెందులూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తోళ్లమడుగు నాగార్జున. చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్ అకౌంటెంట్ ఉప్పలపాటి రామకృష్ణ అన్నారు. మంగళవారం దెందులూరు లోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అతి తక్కువ రేట్లకి ఇంటి రుణాలు, విద్య రుణాలు, ఉద్యోగస్తులు రుణాలు, ప్రాజెక్టు రుణాలు, ఫైనాన్స్, ఆస్తి పై రుణాలు, వ్యవసాయ భూములకు రుణాలను అందించడం జరుగుతుందని రైతులు బ్యాంకు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి. నాగార్జున కోరారు. దీంతోపాటు సంవత్సర కాల పరిమితిలో వెయ్యి రూపాయలు చెల్లించి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుంటే ప్రమాదం జరిగి మృతి చెందితే 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని ఖాతాదారులు మా యొక్క బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు

### నెల రోజుల్లోనే వితంతువులకు పెన్షన్

# కూటమి ప్రభుత్వం ఘనత

- తల సేమియా వ్యాధితో బాధపడుతున్నఅమ్మాయికి కూటమి ప్రభుత్వంలో మొట్టమొదటి పెన్షన్

**కుకునూరు (నవభూమి) డిసెంబర్ 31:-** కుకునూరు మండల కేంద్రం నందు పెన్షన్ల కార్యక్రమం సందడిగా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈరోజు కుక్కునూరు మండల కేంద్రం నందు జనవరి 1వ తారీకున ఇవ్వవలసిన పెన్షన్ ఒక్కరోజు ముందుగా డిసెంబర్ 31 వ తారీకున ఇవ్వటం జరిగినది. పెన్షన్ దారులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్నటువంటి గరటం వసుంధర అనే అమ్మాయికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మొట్టమొదటి పెన్షన్ పదివేల రూపాయలను ఆ అమ్మాయికి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు ఆధ్వర్యంలో కూటమి నాయకులు అందరు కలిసి అందజేయడం జరిగింది. అదే విధంగా ఊటుకూరి నరసింహారావు గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారు మరణించిన నెల రోజుల్లోనే వారి భార్యకు వితంతు పెన్షన్ కింద కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నాలుగు వేల రూపాయలను అందజేయడం జరిగింది.అదేవిధంగా ఓగిరాల కృష్ణ అనారోగ్యం కారణంగా గత నెల రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి భార్యకు నెల రోజుల్లోనే వితంతు పెన్షన్ కింద నాలుగు వేల రూపాయలను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ విధంగా గత ప్రభుత్వంలో వితంతు పెన్షన్ రావాలంటే ఎన్ని సంవత్సరాలు ఎదురు చూసినా కూడా పెన్షన్ వచ్చిన దాకలు లేవు.కానీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక్క నెల రోజుల్లోనే వితంతువులకు పెన్షన్ ఇచ్చినందుకు కూటమి నాయకులపై పెన్షన్ దారులు అందరూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ విధంగా ఎన్నో సంవత్సరాల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్నటువంటి ఆమెకు పదివేల రూపాయలు అందజేయడం, ఒక్క నెల రోజులోనే వితంతువుల కు పెన్షన్ అందజేసిన విధానాన్ని బట్టి కుక్కునూరు మండల ప్రజలందరూ ముఖ్యమంత్రి వర్యులు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులకు ఎంతో అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మల్లిశెట్టి నాగు,తన వెంట పార్లమెంట్ ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి అప్పలరాజు,కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు,కుక్కునూరు ఎంపీపీ గీత వాణి,కుక్కునూరు ఎంపీడీవో నరసింహారావు,కుక్కునూరు సచ్చివాలయ సెక్రటరీ ధర్మా గారు తదితర కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా పేరం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేరం గ్రీష్మ శ్రీ (లక్కీ) జన్మదిన వేడుకలు









**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్య చాలా ప్రధానమైనది అని విద్యా వ్యాప్తికి పేరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామాని శ్రీనివాస హార్వెస్టర్ సరపర అధినేత పేరం శ్రీనివాస్ యాదవ్. శ్రీమతి గుబ్బల మంగమ్మ దంపతులు తెలిపారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెం గ్రామ పరిధిలో నూతన సంవత్సరం సందర్భంగా పేద విద్యార్థుల ఆధ్వర్యంలో పేరం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేరం గ్రీస్మ శ్రీ (లక్కీ) జన్మదిన వేడుకలు పేరం హర్షవర్ధన్. తాతయ్యలు పేరం అక్కయ్య. నాగమణి దంపతులు. పాకనాటి సత్యనారాయణ రంగమ్మ దంపతులు. గ్రామస్తుల ఆధ్వర్యంలో పేరం లక్కీ జన్మదిన వేడుకలను ఘనంగా కనులు పండుగ గా నిర్వహించి విద్యార్థులకు పెన్నులు పుస్తకాలను శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా అధినేత పేరం శ్రీనివాస్ మంగమ్మ దంపతులు గ్రేస్మి శ్రీ చేతుల మీదుగా పేదలకు అందజేశారు. అనంతరం నూతన సంవత్సర సందర్భంగా నూతన సంవత్సరం మరియు గేస్మశ్రీ జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు

## యాదవుల పేటలో నూతన పింఛన్ పంపిణీ

### చేసిన టిడిపి నేతలు పేరం యేసుదాసు .రాజబోయన రమేష్ (కిట్టయ్యు) పేరం నాగరాజు

**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా కాకుండా పింఛన్లను ఒక్కరోజు ముందుగానే అందిస్తూనే దెందులూరు మండలం రామారావు గూడెం శివారు యాదవుల పేటలోని కంచర్ల తిరుపతిరావు ఈ మధ్యకాలంలో మృతి చెందడంతో ఆయన సతీమణి కంచర్ల నారమ్మకు నూతన పెన్షన్ టిడిపి నాయకులు పేరం ఏసుదాసు. పేరం నాగరాజు. రాజబోయిన రమేష్ కిట్టయ్య తదితర నేతలతో కలిసి పింఛన్ దారులకు అందజేశారు



### ఓవైపు వరినాట్లు..మరోవైపు

# పింఛన్ల పంపిణీలో పరిటాల సునీత

- గ్రామాల్లో ఇంటింటికీ.. వ్యవసాయ పొలాల్లో కూలీల వద్దకే పింఛన్లు
- క్యాలెండర్ లో తేదీ మారక ముందే వేతనంలా పింఛన్ ఇస్తున్నాం
- లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందం అంతా ఇంతా కాదు
- మాట ఇస్తే నిలబడే ప్రభుత్వం ఇది.. ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 31 నవభూమి** ఒక వైపు పచ్చని పొలాల మధ్య వరి నాట్లు.. ఇంకో వైపు కూలీల చేతిలో పింఛన్ డబ్బు పెడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గడిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం హరియాన్ చెరువు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది కలసి నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం రామగిరి మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడ మహిళలు వరినాట్లు వేస్తుండటంతో వారితో కలసి మడిలో దిగారు. కూలీలతో వరినాట్లు వేస్తూ సందడిగా గడిపారు. పింఛన్ దారులైన రైతు కూలీలకు పింఛన్లు అందజేశారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి





పింఛన్లు ఇస్తున్నారా.. ఎవరైనా సచివాలయంకి వచ్చి తీసుకెళ్లాలని చెబుతున్నారా.. ఇలాంటి అంశాల గురించి లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటవ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నారని వారు తెలిపారు. తాము పింఛన్ల కోసం ఎదురు చూడాల్సిన రోజులు పోయాయని..చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వేతనంలా పింఛన్లు అందుతున్నాయని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కృష్ణమ్మ నీటితో వ్యవసాయ పొలాలు పులకిస్తున్నాయని... అలాంటి చోటికి వచ్చి నిరుపేద కూలీలకు పింఛన్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఏదైనా మాట ఇస్తే అది నిలబెట్టుకునే ప్రభుత్వం ఇది అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో కీలకమైన పింఛన్ల పెంపు తొలి నెలలో అమలు చేశామన్నారు. గతంలో లాగా పార్టీలు చూసి పింఛన్లు ఇవ్వడం లేదని.. అర్హత ఉంటే ఎవరికైనా పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. ఎవరైనా మహిళలు భర్తను కోల్పోతే అదే నెల నుంచి వితంతు పింఛన్ ఇస్తున్నామన్నారు. తమ ప్రభుత్వ పనితీరు మీద వైసీపీ నాయకులు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని.. ప్రజల్లో కనిపిస్తున్న ఆనందమే మా పనితీరుకి అద్దం పడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## నెల్లూరు నగరంలో అట్టహాసంగా ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ప్రారంభం

**నెల్లూరు,డిసెంబర్ 31,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు వరమహాలక్ష్మి సిల్క్స్ ఎదురుగా ఉన్న రోడ్డులో నూతన ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పినాకిని సొసైటీ వైస్ చైర్మన్ కాకర్ల వెంకట్,పి శివప్రసాద్ నాయుడు,కృష్ణయ్యలు పాల్గొని.. ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ అధినేత అఖిల్ అహ్మద్, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ లో అన్ని రకాల డ్రై ఫ్రూట్ అందుబాటులో ఉన్నాయని.. నెల్లూరు నగర ప్రజలందరూ ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ను సందర్శించి ఆదరించాలని కోరారు.అనంతరం ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ అధినేత అఖిల్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నెల్లూరు నగర ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ ను ప్రారంభించామని.. నగర ప్రజలందరూ ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర డ్రై ఫ్రూట్ స్టోర్ సిబ్బంది,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





# దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలిపిన రాష్ట్ర యాదవ సంఘం నాయకులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్





**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** నూతన సంవత్సర సందర్భంగా కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు. జిల్లా యాదవ సంఘం పూర్వ అధ్యక్షులు. రాష్ట్ర యాదవ సంఘం కీలక నేత. నెరసు వెంకటసుబ్బయ్య యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ. మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు పార్లమెంట్ (ఎంపీ)సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి. పలువురుకు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేరుసు వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ముఖ్యంగా బీసీలు యాదవులు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షింస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్‌ను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ




**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి లో నాణ్యమైన విద్యను మంచి పోషకాహారాన్ని అందిస్తూ ముందుకు వెళుతుందని ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటలక్ష్మమ్మ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ సందర్శించి 10 వ తరగతి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. 10 వ తరగతి విద్యార్థులంతా కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించాలని %బాజజు=ా% వారు విడుదలచేసిన ముఖ్య ప్రశ్నలు అలాగే మాదిరి ప్రశ్నపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయాలని సూచించడం జరిగింది. పాఠశాలలోని ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, స్టిచింగ్ రూమ్, డైనింగ్ హాల్ సందర్శించిరి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని రుచి చూడడం జరిగింది. పిల్లలు రాగి జావను ఏవిధంగా వచ్చి త్రాగుచున్నారో పరిశీలించడం జరిగింది. రిజిస్టర్లు చూసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.



# 6నెలల్లో ఏరోజైనా అసెంబ్లీకి వచ్చి మాట్లాడావా

- ఎమ్మెల్యేతో కలిసి పింఛన్ల పంపిణీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ
- పింఛన్లపంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే..లబ్ధిదారుల్లో హర్షం
- ప్రజా స్పందన లేక పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నావ్
- వైసీపీ అధినేత జగన్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్



**అనంతపురం డిసెంబర్ 31 నవభూమి** అధికారంలో ఉండగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని ప్రజల్ని ఇబ్బంది పెట్టి.. ఇప్పుడు పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విరుచుకపడ్డారు. నగరంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పలు కాలనీల్లో నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కూడా పాల్గొన్నారు. 20వ డివిజన్ లోని పవర్ ఆఫీస్ వద్ద గల మోమిన్ బజార్ లో ముందుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత 5వ డివిజన్ ఖాజా నగర్ లోని గంగా గౌరి థియేటర్ వెనుక గుజిరి మార్గంలో పింఛన్లు అందించారు. 50వ డివిజన్ అరుణోదయ కాలనీ నందు జండా కట్ట వద్ద 42 వ డివిజన్ 6వ రోడ్డు నాగుల కట్ట, 41 డివిజన్ లో కైలాసం రోడ్ లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఒక్క అర్బన్ నియోజకవర్గంలోని 23వేల పింఛన్లు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఐదు సంతకాల్లో పింఛన్లు పెంపు ఒకటి ఉందన్నారు. గతంలో జగన్ కు 2వేల రూపాయల పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్ల కాలం పట్టిందన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే 4వేల రూపాయలు పింఛన్ పెంచి.. మూడు నెలలది కలిపి 7వేలు అందించామన్నారు. పింఛన్లు తీసుకుంటున్నవారిలో ఆనందం అంతా ఇంతా కాదని.. మా పెద్ద కొడుకే వచ్చి పింఛన్ అందిస్తున్నారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. జగన్ చేసిన తిక్క పనుల వలన లక్షా 29వేలు కోట్ల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడిందన్నారు. కానీ ఈ రోజు ప్రజల్లోకి వచ్చి విద్యుత్ ఛార్జీలు పెంచారని పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ప్రజా స్పందన లేక ఒక్కొక్కరి 2వందలు ఇచ్చి జనాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజలు మిమ్మల్ని 11స్థానాలకు పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. 6నెలల్లో అసెంబ్లీకి వచ్చి ఏరోజైనా ప్రజా సమస్యల గురించి మాట్లాడారా అని నిలదీశారు. ప్రజలు మిమ్మల్ని రానున్న రోజుల్లో మరింత ఛీ కొడుతురాని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ అత్యంత పకడ్బందీగా జరుగుతోందని అన్నారు. జిల్లాలో తొలిరోజే రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగిందని అన్నారు. ఎవరైనా తొలి రోజు పింఛన్లు తీసుకోకపోతే... మరో రెండు రోజులపాటు తీసుకునే అవకాశం ఉంటుందని లేదా వచ్చే నెల అయిన తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ రామలింగేశ్వర్, అనంతపురం అర్బన్ తహసిల్దారు హరికుమార్, సచివాల ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు సువార్త సహవాస మందిరం చల్ల చింతలపూడి ఆధ్వర్యంలో

# నూతన సంవత్సర వేడుకలు

- పాస్టర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో నూతనం సంవత్సరం వేడుకలు







**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** ఏసుక్రీస్తు నమ్మితే ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చిన నీతి న్యాయం వైపు మాత్రమే ఉండడమే కాకుండా ప్రతినిత్యం ప్రార్థన పరులై ఉండి దేవుని సేవ చేస్తూ ముందుకు వెళ్లాలని ప్రముఖ దైవజనులు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో . చల్ల చింతలపూడి గ్రామంలోను క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో ప్రముఖ దైవజనులు. పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ గా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం ఏసుక్రీస్తు అందరికీ మంచి చేయాలని అందరి జీవితాల్లో ఆనందం ఉండాలని ప్రతినిత్యం సాక్షిగా దేవుని యందు భయభక్తులు కలిగి జీవనం కొనసాగించాలని పాస్టర్ సుధాకర్ బాబు అన్నారు. యువ పాస్టర్లు వేగివాడ. కన్నాపురం. సీతంపేట తదితర గ్రామాల్లో దేవుని సువార్త ప్రకటిస్తున్న యువ దైవజనులు సరిపల్లి సునీల్. సుజరాజ్ పాల్ అందరి ఆరోగ్యం కోసం



గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రజలందరి అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలు చిన్నారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు క్రైస్తవుని గేయాలను పాడారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు క్రైస్తవుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. రకరకాల విన్యాసాలతో చిన్నారులు ప్రదర్శనలు చేశారు

# రెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ

### కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బండారు శ్రావణి





**అనంతపురం, డిసెంబర్ 31 నవభూమి** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి పంచాయతీలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధర అందించి వారిని సంతోషంగా ఉంచడం మా కూటమి లక్ష్యమన్నారు. స్థానిక సమస్యలను వినడం, అధికారులతో చర్చించి పరిష్కారం చూపడమే మా పని అన్నారు. 2014-2019 నాటి చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం రాజ్యమేలిందని, రైతులకు బిందు సేద్యం, స్ప్రింకర్లు, ట్రాక్టర్లు ఉచితంగా అందజేసి, ప్రతి రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఇకపై కూడా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు, ట్రాక్టర్లను అందించే దిశగా కృషి చేస్తామన్నారు. డ్రోన్ సాంకేతికత ద్వారా పంటలపై రసాయన మందులు పిచికారి చేసే విధానం, తైవాన్ పంపుల ఉపయోగం వంటి వాటిని పరిశీలించి, సబ్సిడీ ద్వారా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని మాటిస్తున్నామన్నారు. రైతన్నల మేలుకోసం మా కూటమి ఎల్లప్పుడూ మీతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**అనంతపురం, డిసెంబర్ 31 : నవభూమి** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎంపీ, ఎమ్మెల్యే పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒకరోజు ముందుగానే ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ముందంజ చర్యలు ప్రజల జీవితాలలో మరింత భరోసా కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



### బాలికల కబడ్డీ పోటీలో సత్తా చాటిన

# బదినేహాల్ బాలికల కబడ్డీ జట్టు



**కౌతాళం, డిసెంబర్31(నవభూమి న్యూస్):** ఉజ్వల మిత్రమండలి, స్వచ్ఛంద సేవా సంస్థ ఆదోని ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ హైస్కూల్ ఆదోని వేదికగా ఆదోని జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాల బదినేహాళ్ బాలికల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రన్నర్ ట్రోఫీని సాధించింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదోని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. అదేవిధంగా ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బెస్ట్ రైడర్ అవార్డును అందుకున్న బధినేహాల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నరసమ్మను ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు సిద్ధప్ప మాట్లాడుతూ ఇటీవల బదినేహాల్ పాఠశాల జట్టు పాల్గొన్న ప్రతి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు గుర్తింపును తీసుకొస్తున్నారన్నారు. ఇదే విధమైన స్ఫూర్తి తో భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, రాజా హుస్సేన్, రంగన్న, ఉస్మాన్ , వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహారాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ చరిత్రలో

# మైలు రాయిగా నిలిచిపోతుంది

- ఉపాధ్యాయుడు లక్ష్మన్న పదవీ విరమణ సభలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- విద్యార్థుల్లో మానవతావిలువలు పెంపొందించండీ
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం డిసెంబర్ 31 నవభూమి** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం రెడ్డిపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో జీవ శాస్త్రం ఉపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న మంగళవారం పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. లక్ష్మన్న ఉపాధ్యాయుడిగా 36 ఏళ్లు విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తి లో రాణించడం ఆ ఉపాధ్యాయుడు చేసుకున్న అదృష్టమన్నారు . ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో అందరికంటే ఉపాధ్యాయుడికి తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. తాను రాజకీయ నాయకుని కంటే అధ్యాపకునిగా ఎంతో ఇష్టంగా ఆ వృత్తిలో రాణించి కష్టం రాజకీయ రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు అలాగే పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉన్నత చదువులు అభ్యసించడంతోనే ఈరోజు రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారని గుర్తు చేశారు. మరి ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నంత విద్యను అభ్యసించేలా ఉండాలని కోరారు. నేటి సమాజంలో విద్యయే పిల్లలకు సరైన ఆస్తి అని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. విద్యతోనే మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు నాతోపాటు ఎమ్మెల్యే సింధూర రెడ్డి యే ఉదాహరణగా పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు లక్ష్మన్న ను పూలమాల శాలవుతో సన్మానించి సత్కరించారు.



# నేడు దెందులూరు నియోజకవర్గ జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని నూతన సంవత్సరం అందరి జీవితాలలో మంచి జరగాలని కోరుకుంటున్నానని జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ మరింత మంచి చేయాలని చేస్తుందనే నమ్మకం ఉందని దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. మహిళా నాయకురాలు కొఠారు ఆదిలక్ష్మి తెలిపారు.జనవరి 1వ తారీఖు నూతన సంవత్సరం సందర్భంగా,దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో,ఏలూరు అశోక్ నగర్ లోని దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన శ్రేణుల మధ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరుపబడును కావున దెందులూరు నియోజకవర్గ ప్రజలు,జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు, అభిమానులు,శ్రేయోభిలాషులు అందరూ పాల్గొనాల్సిందిగా మనస్ఫూర్తిగా కోరుచున్నామని జనసేన పార్టీ కార్యాలయం దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు ఆదిశేషు అన్నారు

# శాలువాలు వద్దు. పుస్తకాలు పెన్నులు ముద్దు



**ఎర్రగొండపాలెం డిసెంబరు 31.నవ భూమి న్యూస్** ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎ రీక్షణ బాబును కలసి శుభాకాంక్షలు తెలపలని ఆశించిన ప్రతి ఒక్కరూ చదువుకొనుచున్న విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం మంచిదిఅని అన్నారు.శాలు వాలుకంటే నోట్ పుస్తకాలు. పెను లు పంపిణీ చేయడంఅని. నాయకులకు అభిమానులకు ఏరిక్షన్ బాబు తెలిపారు.

# వలంటీర్ వ్యవస్థ వల్ల మాదిగలకు అన్యాయం జరిగింది

**పుల్లలచెరువు మండలం డిసెంబర్ 31. నవభూమి** ఎస్సీ వర్గీకరణ. ప్రతిష్టాత్మకంగా జరగాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు.మంద కృష్ణ మాదిగ జాతీయ స్థాయి గ్రామస్థాయి వరకు ఉద్యమమును నడిపించాడు.మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటమే రిజర్వేషన్ ఫలాలుఅని చెప్పుకునే లోపే. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కుల గణన పేరుతో మాదిగలకు మోసం జరిగేలా. ఏర్పాటు చేశారు. గత పాలకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం వాలంటీర్ వ్యవస్థ అని స్పష్టంగా అర్థం అవుతుంది.మాదిగలను.క్రిస్టియన్ గా.పరిగణలోనికి తీసుకొని నిజముగా ఉన్న మాదిగలకు అన్యాయం జరిగిందని. పుల్లలచెరువు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు ప్రకటనలో తెలిపారు. పుల్ల చెరువు మండలం ఒకే కస్టర్ల లో సుమారు 200 మంది మాదిగలను క్రైస్తవులుగా నమోదు చేశారు దీనిని సవరించి మాదిగలగా వీరిని గుర్తించి సర్టిఫికెట్ మంజూరు చేయగలరని వీఆర్వో కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బడిపాటి ఆంజనేయులు. గర్నెపూడి మరికొందరు మాదిగలు పాల్గొన్నారు వెంకటేశ్వర్లు



# రాప్తాడు ప్రజలకు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం డిసెంబర్ 31 నవభూమి** రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని,ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 1వ తేదీ 2025 నుంచి రాబోయే కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని, ఆర్థికంగా బలపడాలని, ప్రతి ఒక్కరితో స్నేహ భావంతో మెలగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసేందుకు 1వ తేదీన తనకు కలవడానికి వచ్చేవారు పూలమాలలు, బొకేలు తీసుకురావద్దని తెలియచేశారు. ఈ సందర్భంగా సమాజంలో ఎంతో మంది విద్యార్థులు ప్రతిభ ఉండి కూడా చదువుకోవడానికి, పుస్తకాలు, పెన్నులు ఇతర విద్యా సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్నారని, పూలమాలలు, బొకేలకు చేసే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపయోగించాలా చూడాలని ఆయన ప్రజలను కోరారు.

# నీలగిరి సంఘం మండలం బిజెపి అధ్యక్షులుగా మల్లి రవి



**నెల్లూరు,డిసెంబర్ 31,(నవభూమి)::** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నీలగిరి సంఘం (34,35,36,37,38, డివిజన్లు ) మండలాధ్యక్షులుగా రెండోసారి మల్లి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లీ రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి కూడా మండలాధ్యక్షుడుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని,తన ఎంపికకు సహకరించిన మండలంలోని బూత్ అధ్యక్షులకు,సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంపులూరు భాస్కర్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాకసిరి పణి రాజు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు రాజేంద్రప్రసాద్, రాజేష్,రాజశేఖర్,మల్లిఖార్జున్,మధు,ప్రదీప్, వెంకట స్వామి,నారాయణ, గురవయ్య,కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగాపురం బిజెపి మండల అధ్యక్షుడిగా అడపాల మదన్ సాయి రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 31,(నవభూమి)::** రామలింగాపురం మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ భాస్కర్ గౌడ్,మండల ఆర్ వో యరబోలు రాజేష్ మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కిరణ్ కుమార్ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో అడపాల మదన్ సాయిరెడ్డిని ఏకగ్రీవంగా రామలింగ పురం మండలం (1,2,12,17,18,19) డివిజన్ల) అధ్యక్షునిగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి,కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ , మండల ఇన్చార్జి దాసరి రాజేంద్రప్రసాద్,మాజీ మండలాధ్యక్షుడు చిలకపాటి శ్రీనివాసుల, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, చిలకల ప్రవీణారెడ్డి గంటా విజయశ్రీ, సుమతి, సుబ్బారావు,మురళి, రాధాకృష్ణారెడ్డి,సునీల్‌రెడ్డినారాయణ,వినోద్,సురేష్,లోకేష్,బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు మాగుంట రాఘవరెడ్డి



**ఒంగోలు జిల్లా. డిసెంబర్ 31. నవభూమి** ఒంగోలు.నూతన సంవత్సరం పురస్కరించు కొని మా గుంట రాఘవరెడ్డి ఒంగోలు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇచ్చిన సందేశం జాతి, మత, కుల, వర్గ విభేదాలకు అతీతంగా ప్రపంచ ప్రజలందరు నూతన సంవత్సర పండుగను జనవరి 1 వ తేదీన ఏంతో ఘనంగా జరుపుకొంటారు. 2025 నూతన సంవత్సరంలో ప్రజలందరు చైతన్యవంతులై మంచి నిర్ణయాలతో వృత్తిపరంగా మరియు వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుచున్నాను. ఈ 2025 నూతన సంవత్సర%శీ%లో ప్రకాశం జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, భోగభాగ్యాలు కలగాలని మరియు నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

ఒకరోజు ముందుగానే పింఛన్లు

# పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి



**కౌతాళం, డిసెంబర్31(నవభూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ తిక్కారెడ్డి ఆదేశాలమేరకు ఉరుకుంద గ్రామంలో క్లస్టర్-2 ఇన్ చార్జి, టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి,శ్రీ కొత్రేశ గౌడ ,మరియు మాజీ ఎంపీటీసీ కురుగోడు గారి ఆధ్వర్యంలో మంగళవారం ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేపట్టారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఒకటో తేదికి ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడంతో అవ్వ తాతలు,మహిళలు , వికలాంగులు,సంతోషం వ్యక్తం చేశారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని అవ్వ, తాతలు అందరూ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి,బూత్ ఇన్ చార్జీలు ఆటో నరసింహులు, సురేంద్ర,జయప్ప,సన్నీ, పక్కిరయ్య,రాజు,ఆనంద్ ఉరుకుంద తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పంచాయితీ సెక్రటరీ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు జీవనాధారమైన భూమికి భద్రత కల్పిస్తాం

## తహశీల్దార్ షేక్ సలీమా

**బాపట్ల - నవభూమి :** ప్రజలకి తమకు చెందిన భూమిపై ఎంతో సెంటిమెంటు ఉంటుందని,వారికి జీవనాధారమైన భూమికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని అందులో భాగంగా మీ భూమి-మీ హక్కు పేరుతో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ షేక్ సలీమా పేర్కొన్నారు. ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజుతోట గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ సలీమా పాల్గొని ప్రసంగించారు. భూమి కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు,వారసత్వం పేర్లు నమోదు,సరిహద్దు సమస్యలు,భూ విస్తీర్ణంలో తేడాలు,కబ్జాలతో కోల్పోయిన భూములు,అసైన్డ్ భూముల పరాధీనం తదితర సమస్యలు గురించి వినతులు స్వీకరించి నిర్ణీత సమయంలో పరిష్కారం చేస్తామని తహశీల్దార్ సలీమా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించారు. మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ,పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,గ్రామ రెవెన్యూ అధికారి షేక్ కాలేషా,గ్రామ పెద్దలు కందుల బాబు,చలమయ్య,అద్దంకి శ్రీనివాసరావు,నక్కా జయశీలరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి లబ్ధిదారులకి పింఛన్ అందజేయాలి

**బాపట్ల – నవభూమి :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లా వ్యాప్తంగా కొనసాగింది.నియమితులైన మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడుతూ పింఛన్ సవ్యంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు.నగదు పంపిణీ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో పర్యవేక్షించారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. 90.19 శాతంగా పింఛన్ పంపిణీ జరగడంతో బాపట్ల జిల్లా ఎనిమిదవ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ తెలిపారు.

# నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, డిసెంబర్ 31 (నవభూమి)** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని ప్రజలంతా ఆనందంగా,సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనే ... నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. 2025 నూతన సంవత్సరం వేడుకలు ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలి

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, డిసెంబర్ 31 (నవ భూమి)** తెలుగు ప్రజలకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే "ఏలూరి సాంబశివరావు" నూతన సంవత్సర 2025 శు భాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం రోజున ఎవరూ కూడా తనను కలిసేందుకు క్యాంపు కార్యాలయానికి రావద్దని సూచించారు.చంద్రన్న పాలనలో స్వర్ణాంధ్ర ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.ఇకనుంచి తనను కలిసేందుకు ఎవ్వరు వచ్చినా కేకులు, బొకేలు, శాలువాలు, దండలు తీసుకురావద్దన్నారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాటించాలన్నారు.పర్చూరు నియోజకవర్గ ప్రజలు మూడు పర్యాయాలు ఎంతో ప్రేమ అభిమానాలతో ప్రజా ప్రతినిధిగా నాకు అవకాశం కల్పించారన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు ఐదు సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు.కొత్త ఏడాదిలో ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే "ఏలూరి"పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించేలా కృషి చేస్తానన్నారు. అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తానని, కొత్త ఏడాదిలో కొంగొత్త ఆలోచనలతో ప్రజల జీవన ప్రమాణాలు, మెరుగైన వసతుల కల్పనకు పాటుపడతానన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి

## టిడిపి సీనియర్ నేత మన్నే రామారావు



**మేదరమెట్ల, డిసెంబర్ 31 (నవ భూమి)** ప్రకాశం జిల్లాలోని ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మన్నె రామారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరానికి స్వస్తి చెప్పి ప్రజలందరూ కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కొత్త సంవత్సరంలో అనుకున్న ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు రామారావు తెలిపారు. ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదిలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు. కొత్త ఆలోచనలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని రామారావు తెలిపారు.

# పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్





**కందుకూరు, డిసెంబర్ 31 (నవభూమి)** కుల,మతాలకతీతంగా గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో వైద్యసేవా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కీర్తిశేషులు డాక్టర్ సుల్తాన్ మోహిద్దీన్ వారి జన్మదినం సందర్భంగా వారిని స్మరించుకుంటూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి వందమంది పేదవారికి నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేశారు.డాక్టర్ సుల్తాన్ మోహిద్దీన్ వారి జ్ఞాపకార్థం పేదవారికోసం ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు వారి కుటుంబ సభ్యులను ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్,డాక్టర్ ఆదిలాబాను, ముష్టాక్, జావహర్ బాను, అశ్వాక్,రహంతున్నిసా పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి శాంతి స్వభ్రతత్వం స్వేచ్ఛ కలగాలి

## ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ పి బాల



**దెందులూరు డిసెంబర్ 31 నవభూమి** నూతన సంవత్సరం అంతా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ శాంతి స్వయం ఉపాధి అభివృద్ధి సేవాభావం దేవుని దయవల్ల లభించాలని ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ బి బాల అన్నారు మంగళవారం సోమవారపుపాడు సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో ఆయన నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరం బాధితులతో పాటు ప్రజలందరికీ దేవుని ఆశీస్సులు లభించాలన్నారు ప్రతి ఒక్కరు నిరంతర ప్రార్ధన ఆధ్యాత్మిక చింతన తో దేవుని ప్రార్థించాలన్నారు అనంతరం కళాశాల అధ్యాపకులు అధ్యాపక విద్యార్థిని విద్యార్థులు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి నూతన సంవత్సర కేకును కట్ చేశారు. అనంతరం అందరికోసం ఫాదర్ పి బాల ప్రత్యేక దివ్య పూజా బలి అర్పించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# ప్రతి రైతు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## బుక్క పట్నం చెరువుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నీటి విడుదల





**అనంతపురం డిసెంబర్ 31 నవభూమి** పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి సమీపంలో హంద్రీనీవా కాలువ ద్వారా పారుతున్న కృష్ణాజిల్లాలను బుక్కపట్నం చెరువుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. పెద్ద కమ్మవారి పల్లి సమీపంలో హంద్రీ నీవా కాలవ ద్వారా పారుతున్న కృష్ణా జలాలను మంగళవారం జేసిబి తో కాలువకు గండి కొట్టి చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందనే నానుడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

**అనంతపురం డిసెంబర్ 31 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలో మంగళవారం ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒకరోజు ముందుగానే 31వ తేదీనే పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలో అరియర్స్ తో కలిపి వృద్ధులకు ,ఒంటరి మహిళలకు 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతినెల ఇంటింటికి వెళ్లి ఒకటో తేదీ రాకనే 31 తేదీనే వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతులకు వికలాంగులకు పెన్షన్లు అందిస్తున్నామని ఆమె తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయడంతో పాటు మౌనిక సదుపాయాలు కల్పిస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

